

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 248 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 04, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# స్నేహ బంధం నమ్మక ద్రోహం



స్నేహం విలువలు చీలిన బతుకులు

స్వార్థపు విలువలకు చీలిపోతున్న స్నేహ బంధాలు

పల్లె స్నేహం పట్నపు స్నేహాలకు మధ్య ఎంతో వ్యత్యాసం ఉంటున్నది

నేటి స్నేహాలు తాగుడుకు తినుడుకు  దందాలు చేసుడుకే ప్రాధాన్యతనిస్తున్నాయి

స్నేహితుల బంధాలు ప్రాణాలు పోయే వరకు  కొనసాగుతున్నాయా

స్వార్థ ప్రయోజనాల కోసం స్నేహం చేయకండి

సమిష్టి విలువలతో కూడిన స్నేహం ఎంతటి ఫలితాలు నైనా రాబడుతుంది

రాజకీయ నాయకులు చూపించే స్నేహం విలువల్లో ఎన్ని రకాల రంగులు మారుతున్నాయో..

స్నేహం విలువల్లో నిజాయితీగా ఉన్న వ్యక్తుల కన్నా నటించే వ్యక్తులకి గొప్పతనం లభిస్తుంది

కష్టకాలంలో కనికరం చూపలేని స్నేహాలు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రపంచంలో అన్నిటికంటే అమూల్యమైనది నమ్మకం అని అది కలగడానికి ఏళ్లు పడితే కోల్పోవడానికి క్షణం చాలంటూ డాక్టర్ బరిగెల శివ విశ్లేషించారు. ఎప్పటికీ సొంతంగా ఉండే స్నేహ బంధాలు నిర్లక్ష్యపు భావాలు పెంచుకొని మనస్పర్ధలు తెచ్చుకుంటూ స్వార్థ స్వప్రయోజనాల కోసం ఆరాటపడుతూ స్నేహానికి విలువ లేకుండా చేస్తున్నారన్నారు.ఏ రాష్ట్రంలోనైనా ఏ దేశంలోనైనా నిజాయితీని నమ్ముకుని స్నేహం చేయాలనుకునే వ్యక్తులు అన్ని ఉన్నప్పటికీని అనుకోని రీతులుగా ఒంటరి వాళ్ళుగానే బతకాల్సి వస్తుందన్నారు.కొంతమంది వ్యక్తులు స్నేహంగా నటిస్తూనే కారణం లేకుండా శత్రువులుగా మారిపోతూ సమయం దొరికినప్పుడల్లా స్నేహితుల రూపంలో నాశనాన్ని కోరుకుంటున్నారన్నారు. స్నేహం చేయడంలో తప్పులేదు గాని విలువలు లేని స్నేహం చేయడం వల్ల స్నేహానికే విలువ తగ్గిపోతుందన్నారు.ప్రస్తుత కాలంలో

- మిగతా 2లో..



## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెగాస్టార్ చిరంజీవి

హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశం

మర్యాదపూర్వక భేటీ అని సీఎం కార్యాలయం వెల్లడి

భేటీ వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేసిన సీఎంఓ

తెలుగు సినీ కార్మికుల ఫెడరేషన్ సమ్మె పిలుపు నేపథ్యంలో ప్రాధాన్యత

పరిశ్రమ సమస్యలపై చర్చించారనే ఊహాగానాలు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఈ భేటీ జరిగింది. చిరంజీవి మర్యాదపూర్వకంగా సీఎంతో సమావేశమై మాట్లాడారంటూ సీఎంఓ కార్యాలయం ఈ భేటీకి సంబంధించిన వీడియోను 'ఎక్స్' ప్లాట్‌ఫారమ్‌లో పోస్టు చేసింది. కాగా, చిత్ర పరిశ్రమలోని సమస్యలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని చిరంజీవి కలిశారనే ప్రచారం జరుగుతోంది. తాజాగా, తెలుగు సినీ కార్మికుల ఫెడరేషన్ సమ్మెకు పిలుపునిచ్చిన సమయంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యత సంతరించకుంది.

## ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు: బిల్ గేట్స్ కీలక విశ్లేషణ

సాధారణ కోడింగ్, టెలిసేల్స్ పనులను ఏఐ చేయగలదని తెలిపిన బిల్ గేట్స్

సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను అధిగమించడానికి ఇంకా సమయం పడుతుందని వెల్లడి

పారాలీగల్స్, ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్ల వంటి ఉద్యోగాలకు ముప్పు తప్పదని అంచనా

ఏఐ పురోగతి వేగం తనను చాలా ఆశ్చర్యపరిచిందని ఆయన వ్యాఖ్య

ఢిల్లీ, జై భీమ్ న్యూస్

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, దాని ప్రభావంపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. ఏఐ రాకతో పారాలీగల్స్, ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్ల వంటి కొన్ని ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన అంగీకరించారు. అయితే, ఇదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐ ఒక గొప్ప వరంగా మారుతుందని, అనేక రంగాల్లో ఉత్పాదకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఏఐ సామర్థ్యాలపై మాట్లాడుతూ, టెలిసేల్స్, టెలి సపోర్ట్ వంటి పనులతో పాటు సాధారణ కోడింగ్ టాస్క్‌లను కూడా ఏఐ సమర్థవంతంగా నిర్వహించగలదని బిల్ గేట్స్ పేర్కొన్నారు. అయితే, అత్యంత సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను ఎదుర్కొనే స్థాయికి ఏఐ ఇంకా చేరుకోలేదని స్పష్టం చేశారు. ఈ స్థాయికి చేరడానికి ఒకట్రెండు సంవత్సరాలు పడుతుందా లేక దశాబ్ద కాలం పడుతుందా అనే దానిపై నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఆయన వివరించారు. ఏఐ పరిశోధనలో కనిపిస్తున్న వేగవంతమైన పురోగతి తనను ఆశ్చర్యపరిచిందని గేట్స్ తెలిపారు. ముఖ్యంగా అల్ప ఆదాయ దేశాలలో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ఉత్పాదకతను పెంచడానికి ఏఐకి అపారమైన అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సరైన పద్ధతిలో వినియోగిస్తే, ఏఐ మానవాళి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. గతంలో పరిశ్రమల్లోకి రొబోటిక్ ఆర్మ్స్ వచ్చినప్పుడు బ్లూ-కాలర్ ఉద్యోగాలపై ఎలా ప్రభావం పడిందో, ఇప్పుడు ఏఐ రాకతో వైట్-కాలర్ ఉద్యోగాలపై అలాంటి ప్రభావమే ఉంటుందని ఆయన పోల్చారు. ఈ మార్పులకు అనుగుణంగా ప్రపంచం సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

## తెలంగాణ వర్సిటీలో విద్యార్థిని బలవన్మరణం

తెలంగాణ యూనివర్శిటీ సౌత్ క్యాంపస్‌లో ఘటన

హాస్టల్ గదిలో ఉరివేసుకొని మృతి చెందిన

పీజీ విద్యార్థిని అశ్విని

యాజమాన్యంపై విద్యార్థులు ఆగ్రహం

అత్యవసర వాహనాన్ని ధ్వంసం చేసిన విద్యార్థులు

కామారెడ్డి, జై భీమ్ న్యూస్

కామారెడ్డి జిల్లా బిక్కనూరులోని తెలంగాణ యూనివర్సిటీ (టీయూ)లో విషాదం చోటు చేసుకుంది. సౌత్ క్యాంపస్ హాస్టల్ గదిలో ఒక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. పీజీ తెలుగు విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన అశ్విని (24) హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అశ్వినిని ఆసుపత్రికి తరలించేందుకు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంపస్ ఆవరణలో అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి తీసుకువెళ్ళడానికి ఉపయోగించే వాహనాన్ని విద్యార్థులు ధ్వంసం చేశారు. డ్రైవర్‌పై దాడి చేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జై భీమ్
POWER OF PEOPLE

# బాలవికాస సంస్థ వారి సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు







**ఇచ్చిన మాట ప్రకారం బాలవికాస నిర్వహణ కోసం 5 లక్షల రూపాయల తన నిధులను కేటాయిస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు**

**కాలనీ/ బస్తీల అంతర్గత డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ సమస్యలను దశలవారీగా పూర్తి చేయిస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**

జై భీమ్ న్యూస్ హన్మకొండ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో బాల వికాస సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను నేడు రిబ్బన్ కట్ చేసి, బటన్ నొక్కి ప్రారంభించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కెఆర్ నాగరాజు తొలుత ఎమ్మెల్యే నాగరాజు, బాలవికాస సంస్థ బాధ్యులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులకు ATW (ఎనీ టైమ్ వాటర్) కార్డులను ఎమ్మెల్యే నాగరాజు, బాలవికాస సంస్థ బాధ్యులు పంపిణీ చేశారు. తదనంతరం బాలవికాస సంస్థ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ బాలవికాస అనేది ఒక స్వచ్ఛంద సంస్థ, ఇది పట్టణ/ గ్రామీణాభివృద్ధి మరియు సామాజిక సేవ రంగాలలో పనిచేస్తుంది. ముఖ్యంగా, ఇది భారతదేశంలో గ్రామీణ ప్రాంతాలలో సుస్థిర అభివృద్ధి కోసం పనిచేసే ఒక ప్రముఖ సంస్థగా పరిగణించబడిందన్నారు. బాలవికాస సంస్థ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం మరియు స్థిరమైన అభివృద్ధిని సాధించడం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది నీటి నిర్వహణ, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం మరియు జీవనోపాధి వంటి వివిధ రంగాలలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు వెళుతుందన్నారు. బాలవికాస సంస్థ గ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి వనరులను సమకూరుస్తుంది మరియు వాటిని సమర్థవంతంగా వినియోగిస్తుందన్నారు. భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం బాలవికాస నిర్వహణ కోసం 5 లక్షల రూపాయల నా నిధులను కేటాయిస్తానని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు. కాలనీ/ బస్తీ ల అంతర్గత డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ సమస్యలను దశలవారీగా పూర్తి చేయించే బాధ్యత నాదన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 ఫోన్ చేసి మీ సమస్యను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు బాలవికాస సంస్థ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ప్రాణాలతో చెలగాటం ఆడుకున్న కార్పొరేట్ విద్యాసంస్థలు

**హన్మకొండ ఎస్.ఆర్.కళాశాలలో విద్యార్థిని అనుమానాస్పద మృతి**

**ఘటనా స్థలంలో లభ్యమైన సూసైడ్ నోట్**

**కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ డిమాండ్**

జై భీమ్ న్యూస్, హన్మకొండ



హనుమకొండ నయీమ్ నగర్ లోని ఎస్.ఆర్ జూనియర్ కళాశాలలో చదువుతోన్న విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెంది కలకలం రేపింది.మంచిర్యాల జిల్లాకు చెందిన మిట్టపల్లి శివాని (16) ఎం.పి.సి మొదటి సంవత్సరం విద్యార్థినీ,కళాశాల ప్రాంగణంలోనే మృతిచెందింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా కళాశాల యాజమాన్యం నేరుగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి మార్చురీకి తరలించింది. ఈ చర్య పై శివాని కుటుంబ సభ్యులతో పాటు విద్యార్థులలోనూ తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఘటనాస్థలంలో ఒక సూసైడ్ నోట్ లభించింది.అందులో కళాశాలలో చేర్చే ముందు ఒక్కసారి ఆలోచించాల్సిందిలే అంటూ అ చదువు నాకు అర్థం అవుతలేదు మా తల్లి తండ్రులు ఇంత ఫీజ్ కట్టి చదువుతున్న నాకు సరైన మార్కులు రావడంలేదు అని శివాని తన మనోవేదనను వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.ఈ కార్పొరేట్ విద్యా విధానంమే తన చావుకు కారణం అని అ లెకలో తాను స్పష్టంగా తెలియచేసింది.అంతేగాక ఈ లేఖతో మరింత అనుమానాలు ముదిరాయి. పూర్తి విషయాలను వెలికితీసేందుకు పోలీసులు విచారణ ప్రారంభించారు. కళాశాల యాజమాన్యం నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. విద్యార్థి సంఘాలు,తల్లిదండ్రులు ఈ ఘటనపై సీరియస్ గా స్పందిస్తూ, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలని.పై అధికారులు తన చావుకు కారణంమైన విద్య సంస్థ పర్మిషన్ రద్దు చేసి మూసివేయాలని పి డీ ఎస్ యూ విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు.

# ఐనవోలు మండలంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

జై భీమ్ న్యూస్ హన్మకొండ





నేడు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీ నుండి ఐనవోలు పంతిని,లింగమొరిగూడెం, పున్నెల్, ఒంటిమామిడిపల్లి గ్రామాలనుండి భారీ స్థాయిలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరటం జరిగింది. వర్ధన్నపేట నియోజకవర్గం, ఐనవోలు మండల బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం మండల కేంద్రంలోని మల్లికార్జున గార్డెన్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ క్లస్టర్ల వారిగా సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సమావేశంలో ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కష్ట కాలంలో మనవెంబడి ఉన్నవారే మన వారు. సర్వేలన్నీ మన వైపే ఉన్నాయి. గతంలో నేను ఈ ప్రాంతానికి ఎంత మేలు చేసానో మి అందరికి తెలుసు. ఈ ఉమ్మడి వరంగల్ కి సాగు నీరు కోసం ఉద్యమం చేసింది నేను కొంతమంది చిల్లర వాక్యలు చేస్తున్నారు అది వారి విజ్ఞతకే వదిలేస్తున్న ఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుంది. ఈ సమయంలో అధికార పార్టీ నుండి మన పార్టీ చేరుతున్నారంటేనె అర్థం చేసుకోవాలి ఈ ప్రభుత్వ పనితనం గురుంచి ఈ మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని పోయి పని చేయాలి. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉంది. ఎప్పుడు ఎన్నికల వచ్చినా కేసీఆర్ గారే ముఖ్యమంత్రి. గడపగడపకు మన కార్యకర్త తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది. తొందర్లోనే కమిటీలు వేసి ప్రతి కార్యకర్తకి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తాం. ఇందిరమ్మ ఇండ్లని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఇది ఒక మోసపూరితమైనటువంటి పథకం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు! తెలంగాణ లో ఒక పెద్ద బ్లాక్మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం.! రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం "రైతు భరోసా" నిధులు విడుదల చేసిందన్నారు..!! కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు! రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది.. సరైన పాలన లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు. పార్టీ క్యాడర్, యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి. ప్రజలు, నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90% బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, తాజా, మాజీ ముఖ్య నాయకులు, ఎంపీటీసీ ఇంచార్జీలు, మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్, సోషల్ మీడియా నాయకుల పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



జై భీమ్ న్యూస్ హన్మకొండ

పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు.పదవీ విరమణ పొందిన వారిలో , ఏ.ఎస్.ఐ వివిఎల్ ఎన్ మూర్తి,హెడ్ కానిస్టేబుల్ జె. కేశవ్, కానిస్టేబుల్ యం. ఎల్లయ్య, నాల్గవ తరగతి ఉద్యోగి కె. యాదయ్య వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి, శ్రీనివాస్, ఆర్. ఐలు నాగయ్య, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

## ఆపరేషన్ స్మైల్ ద్వారా 177 చిన్నారులకు విముక్తి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

జై భీమ్ న్యూస్ హన్మకొండ






ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 177 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.గత నెల జులై మొదటి తారీఖు నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 177 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగింది.ఇందులో 149 మంది బాలలు, 28 మంది బాలికలు వున్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణతో , ఇతర రాష్ట్రాలకు 97మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ తనిఖీల్లో గుర్తించిన 171 చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించడమైదని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## వరంగల్ జిల్లా ఖిలావరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలో భూ వివాదం ఘర్షణకు దారి తీసింది

జై భీమ్ న్యూస్ వరంగల్

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలో ఒక్కటైనా బొల్లికుంట గ్రామస్తులు. పోలీసుల ఎదుట ప్రత్యర్థులను తరిమికొడుతున్న గ్రామస్తులు. తమ భూమని ఖబ్జా చేసే ప్రయత్నాన్ని మానుకోవాలంటూ హెచ్చరిక. ఉదయం 9.00 గంటల భూమిలోకి దొంతి ఇంద్రసేన రెడ్డి అతని అనుచరులు అతని భార్య మరియు అల్లుడు 100 మంది కిరాయి వ్యక్తులతో జేసీబీ మరియు డోజర్ తీసుకొని వచ్చిన వైనం. స్థానికలుపై ఇష్టం వచ్చినట్లు కొట్టి చంపుతాం అని భేదిరించి భూమిలోకి ప్రవేశించి భయ భ్రాంతులకు గురి చేసిన దొంతి ఇంద్రసేన వర్గం అని వాపోతున్న గ్రామస్తులు... సీసీ కెమెరాలను ధ్వంసం చేసి హార్డ్ డిస్క్ ని తీసువెళ్లి నిర్మించిన ఇంటిని కూల్చి వేసినట్లు ఆరోపణ. మారన ఆయుధాలతో బెదిరిస్తూ అక్కడ ఉన్న నిర్మాణాన్ని కూలివేవడమే కాకుండా ఎక్కడ చెపుతారో చెప్పుకోండి అంటూ ఎవరు అడిగితే వాళ్ళని సైతం కొట్టి చంపుతామని బెదిరిస్తూ విధ్వంసం సృష్టించడంతో ఏకమయిన గ్రామస్తులు. గ్రామస్థుల సమాచారం తో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు. పోలీస్ స్టేషన్ కి తరలింపు... ఇంద్రసేనరెడ్డి మరియు అతని అనుచరులు చేసిన విధ్వంసకాండ పై పోలీసులు తమకు న్యాయం చేయాలని బాదితులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.



# ప్రజల నుండి కాంగ్రెస్ ప్రభుత్వంపై సానుకూల స్పందన వస్తుంది





**పార్టీ పాటిష్టంగా ఉంటే అందరికి అవకాశాలు వస్తాయి.**
**ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలి.**
**వాస్తవాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి.**
**ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీజేపీ, బిఆర్ఎస్ లు ధర్నా నాటకాలు ఆడుతున్నాయి.**
**బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడం బిజెపికి ఇష్టం లేదు**
**బీజేపీ దివాళాకోర్, చిల్లర రాజకీయాలు చేస్తుంది**
**తెలంగాణపై చిన్న చూపు చూస్తూ అడుగు అడుగునా అన్యాయం చేస్తుంది**
**స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి**
**నియోజకవర్గానికి 900కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చా**
**రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇన్ని నిధులు రాలేదు**
**రానున్న రోజుల్లో నెంబర్ 1 నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా**
**స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎదురులేని పార్టీ కాంగ్రెస్ పార్టీ**
**అందరం కలిసి పార్టీని బలోపేతం చేసుకుందాం**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎవరూ ఎప్పుడు వచ్చారన్నది కాదు ఎవరు ఎంత పని చేస్తున్నారనేది ముఖ్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ నందు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 7మండలాలు, ఘనపూర్ మున్సిపాలిటీకి సంబందించిన సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన 106మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 41లక్షల 89వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బీజేపీ, బిఆరఎస్ పార్టీలు బిసి రిజర్వేషన్ల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వీధి నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. ఒకరు ఇందిరా పార్క్ దగ్గర, మరొకరు కరీంనగర్ లో ధర్నాలు చేస్తున్నారని, అసలు బీజేపీ, బిఆర్ఎస్ లు ఎందుకు ధర్నా చేస్తున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాసన సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే దానికి చట్టభద్దత కల్పించకుండా ప్రజలను మభ్యపెట్టడానికి ధర్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం బీజేపీకి ఇష్టంలేదని అందుకే ఇలాంటి దివళాకోర్ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. తెలంగాణ బీజేపీ నాయకులకు, బిఆర్ఎస్ పార్టీకి బిసలపైన ప్రేమ ఉంటే వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిసి రిజర్వేషన్ బిల్లుకు చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాని ప్రజలను తప్పుదోవ పట్టించే చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అడుగు అడుగునా అన్యాయం చేస్తుందని, తెలంగాణ పైన చిన్న చూపు చూస్తుందని అన్నారు. తెలంగాణ బీజేపీ మంత్రులు, ఎంపీలు ఎందుకు నిధులు తీసుకురాలేకపోతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలకు మీరు జవాబుదారి కదా, తెలంగాణ అభివృద్ధి పై మీకు పట్టింపు లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై కోపంతో తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు చేసే అసత్యపు ఆరోపణలను, తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని, వాస్తవాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ, పార్టీ పటిష్టంగా ఉంటేనే అందరికి అవకాశాలు వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సానుకూల స్పందన వస్తుందని అన్నారు. ప్రతీ ప్రజల కోసం పని చేస్తూ వారి కష్ట సుఖలలో పాలుపంచుకోవాలని, ప్రజలలోఉండే వారికే పదవులు వస్తాయని వెల్లడించారు. స్థానిక సంస్థలఎన్నికలలో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు మనపై చూపించే ప్రేమ అభిమానలను కాపాడుకోవాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో మన బలం ఏంటో చూపించాలని అందుకు ప్రతీ ఒక్క కార్యకర్త కంకణబద్దులై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి 900కోట్ల పైచిలుకు నిధులు తీసుకువచ్చానని, ఇంత పెద్ద మొత్తంలో అభివృద్ధి నిధులు రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాలేదని స్పష్టం చేశారు. కేవలం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మాత్రమే వచ్చాయని దీనిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. మీ అందరి సహకారంతో రానున్న రోజులలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ 1నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఒకరోజు నేను వేసిన బీజం ఈ రోజు నియోజకవర్గ రైతులను, ప్రజలను కాపాడుతుంది అంటే అంతకంటే తృప్తి ఏముంటుందని ఆనందం వ్యక్తం చేశారు. దేవాదుల పథకం ద్వారా నియోజకవర్గంలో 80శాతం సాగు నీరు అందుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి కాలువల ద్వారా సాగు నీరు అందించి రైతుల పంటలను కాపాడే బాధ్యత నాదని తెలిపారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ కాలువల ద్వారా పంట పొలాలకు సాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎదురులేని పార్టిగా కాంగ్రెస్ పార్టీని నిలపాలని అందుకు మనందరంసమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నేను ఎవరికీ బయపడనని, ఎవరిముందు తల వంచనని ఎందుకంటే నేను నిజాయితీగా ఉంటానని, ఎప్పుడు తప్పు చేయనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి గార్డెన్ లో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఐనవోలు మండల పరిధిలోని పంథిని,పున్నేలు, ఒంటిమామిడిపల్లి, లింగమోరి గూడెం గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎర్రబెల్లి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు నమ్మి జనం మోసపోయారన్నారు.రేవంత్ మాయమాటలు నమ్మి అన్ని వర్గాల ప్రజలు ఆగమైతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది పాలనతోనే జనం కాంగ్రెస్ ను వ్యతిరేకిస్తున్నారన్నారు.కేసీఆర్ పాలనే బెస్ట్ అంటూ కితాబిస్తున్నరన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.పాత కొత్త అనే తేడా లేకుండా కార్యకర్తలందర్నీ కంటికి రెప్పలా కాపాడుకుంటానాని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తంపుల మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపెల్లి చందర్ రావు,ఎన్నికల ఇంచార్జ్ గుజ్జ గోపాల్ రావు, ఐనవోలు గ్రామ ఇంచార్జిలు రాంమూర్తి పోలపల్లి, ఆవాల రాధికా రెడ్డి(కార్పొరేటర్ ), వివిధ గ్రామాల ఇంచార్జిలు జయశంకర్, క్రాంతి, రాకేష్, వేణు రాజేందర్, మాజీ సర్పంచులు పల్లకొండ సురేష్, ఉస్మాన్ అలీ, ఎల్లగౌడ్,లక్ష్మణ్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల కుమార్, అశోక్, రఘువంశీ, నాగరాజు, దుపెల్లి రాజు, చందు, రవి, మహేష్ లింగారెడ్డి మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వర్క్ ఫ్రమ్ హెూం అంటూ యువకుడికి టోకరా

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసే నేరగాళ్ల సంఖ్య ఇటీవల బాగా పెరిగింది. విద్యావంతులైనప్పటికీ, నిరుద్యోగుల ఆశలను, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా మెదక్ జిల్లాలో ఓ యువకుడు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయాడు. మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన యువకుడి నుంచి సైబర్ నేరగాళ్లు విడతల వారీగా రూ.2 లక్షలు కాజేశారు. 'వర్క్ ఫ్రమ్ హెూమ్' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో సైబర్ నేరగాళ్లు ప్రకటన పెట్టారు. కొద్ది మొత్తం పెట్టుబడి పెడితే ఉద్యోగంతో పాటు లాభాలు కూడా వస్తాయని నమ్మబలికారు. దీంతో ఆకర్షితుడైన యువకుడు మోసగాళ్ల మాటలు నమ్మి, విడతల వారీగా రూ.2 లక్షలు చెల్లించాడు. చివరికి మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటనతో విషయం వెలుగులోకి వచ్చింది.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్యా మిశ్రా





**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఆదివారం ఉదయం తెలంగాణా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్యా మిశ్రా ఐపిఎస్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన సౌమ్యామిశ్రాకి భద్రకాళి శేషు అయ్యగారు, ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌమ్యామిశ్రా వెంట శుభం ప్రకాష్ ఐపిఎస్ తదితర పోలీసు అధికారులున్నారు. ఆదివారం రోజు కూడా కావడంతో భక్తులు అమ్మవారి దర్శనమునకు పోటెత్తారు.

## వెంగళదాస్ రమేష్‌కి చేయూతనందించిన జడ్పీహెచ్ఎస్ హసన్ పర్తి 1989-90 10వ తరగతి పూర్వ విద్యార్థులు

**మతిస్థిమితం లేని దోస్త్‌కు చేయూత**
**రేహాబిటేషన్ సెంటర్‌లో చేర్చిన మిత్రులు**



**హన్మకొండ జిల్లా(హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన వెంగళ దాసు రమేష్ కొన్నేళ్లుగా మతిస్థిమితం లేకుండా ఉన్నస్థితిని గ్రహించిన తన పదవ తరగతి మిత్రులు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా రమేష్ ను రిహాబిటేషన్ సెంటర్ హనుమకొండలో చేర్చి స్నేహం గొప్పతనాన్ని చాటుకున్నారు. హసన్ పర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-90 10వ తరగతి బ్యాచ్ కి చెందిన వెంగళదాసు రమేష్ తన కుటుంబ పరిస్థితుల వలన కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి హసన్ పర్తి స్మశాన వాటికలో జీవితం గడుపుతున్నాడు. స్మశానంలో కార్యక్రమాలకు వచ్చిన వారు తెచ్చిన ఆహార, పానీయాలని నిత్యం స్వీకరిస్తూ, స్మశానంలోనే నిద్రిస్తూ.. జీవితం గడుపుతున్నాడు. వెంగళదాస్ రమేష్ మిత్రులైన 10వ తరగతి బ్యాచ్ కి చెందిన స్నేహితులు ఆదివారం ఫ్రెండ్షిప్ డే (స్నేహితుల దినోత్సవం)ను పురస్కరించుకొని మిత్రులందరికీ స్మశానం వద్దకు వెళ్లి రమేష్ కు కటింగ్ చేయించి, స్నానం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం రెండు జతల నూతన బట్టలను అందించి రమేష్ తో కలిసి, సహా పంక్తి భోజనం చేయడం మిత్రుల గొప్పతనాన్ని చాటుకున్నారు. పదవ తరగతి గ్రూపు కుటుంబ సభ్యుల సూచనలతో తోటి మిత్రులైన కడార్ల పరమేశ్వర చారి, ఎలుక రాజు సదానందం, దండుగూడెం రాజ్ కుమార్, గుడికందుల సురేష్, ఆరెల్లి వెంకటస్వామి, సయ్యద్ అహ్మద్, మట్టెడ సురేందర్, బోనగాని రమేష్ గౌడ్ లతో హన్మకొండలోని హెల్పింగ్ హ్యాండ్ రీహబిటేషన్ సెంటర్ లో చేర్పించారు. అదే సెంటర్లో అధిక మద్యం సేవించి, మత్తు పానీయాలకు అలవాటు పడిన వారితో కలిసి ఫ్రెండ్షిప్ డే కేక్ కట్ చేసి సెలబ్రేషన్ జరుపుకోవడం వారికి ఎంతో ఆనందానికి గురిచేసిందని తెలిపారు.

## నీటి వాటాలో ఒక చుక్క వదులుకోం.. లోకేష్‌కు మంత్రి పొన్నం కౌంటర్

**జై భీమ్ న్యూస్, హైదరాబాద్**

లోగడ కేంద్ర ప్రభుత్వం, ఇంకా ట్రిబ్యునల్ తెలంగాణకు కేటాయించిన నీటి వాటా విషయంలో ఒక చుక్క కూడా వదులుకోం..' అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మంత్రి నారా లోకేష్ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చేస్తున్న వాదనలో ఏ మాత్రం వాస్తవం లేదని మంత్రి పొన్నం ఆదివారం మీడియాతో మాట్లాడుతూ విమర్శించారు. నీటికి సంబంధించిన విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలు సంయనంతో పరిష్కరించుకుంటే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. లేనిపక్షంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో నెలకొన్న పరిస్థితులు పునరావృత్తం అవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని ఆయన మంత్రి లోకేష్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. నీటి విషయంలో మా కోటా, వాటా పూర్తికాక ముందే వరద జలాల పేరిట ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం భావ్యం కాదని మంత్రి పొన్నం ఆయనకు సూచించారు. రైతుల హక్కుల కోసం తాము బాజప్తా మాట్లాడుతామన్నారు.

## మహా కవి డాక్టర్ సి.నారాయణ రెడ్డి 94వ జయంతి సందర్భంగా సినారె అవార్డు

**కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు అధ్యాపకులు డాక్టర్ మంథని శంకర్‌కు ప్రధానం**




జై భీమ్ న్యూస్, హైదరాబాద్

మహాకవి సి.నారాయణరెడ్డి గారి 94 జయంతి సందర్భంగా సినారె సినారె సినారే కళా పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవంలో, సభాధ్యక్షులు డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, చేతుల మీదుగా సినారె అవార్డు అందజేశారు. ఈ కార్య క్రమంలో కళా పీఠం అధ్యక్షులు మట్టినేని రాములు,అదేవిధంగా డాక్టర్ కోరేటి రంగయ్య, మంతర్ శంకర్ కి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేటి నిజం పత్రిక ఎడిటర్ దేవదాసు, మంతర్ శంకర్ సాహిత్యాన్ని కొనియాడారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాలు తనిఖీలు

**కన్నాయిగూడెం ఎస్ఐ .వెంకటేష్**



కన్నాయిగూడెం, జై భీమ్ న్యూస్

ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండల పరిధిలో ఆదివారం వాహనాల తనిఖీలను కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ ముమ్మరంగా నిర్వహించారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు రోజు సందర్భంగా కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో రాజన్న పేటలో వాహన తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే మార్గాల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టారు. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా సరిహద్దుల్లోని పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్ అన్నారు. అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీ.సీల ఐక్యత వర్ధిల్లాలి

**బీ.సీల ఉద్యమం కొనసా గించాలి**
**బీసీల రిజర్వేషన్ అమలు కొరకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి**
**మా బిసిల ఆత్మ బంధువు కల్వకుంట్ల కవిత**
**కల్వకుంట్ల కవిత : బిసి ఉద్యమం - ఓ విశ్లేషణ**
**డాక్టర్. నలమాస శ్రీకాంత్ గౌడ్**

ఉమ్మడి వరంగల్ జై భీమ్ న్యూస్:-

రోజుకొక్క జంతువు సింహానికి ఆహారంగా మారుతున్న అడవిలో, నీలాంటోడే ఇంకోడు వున్నాడు అంటూ, సింహాన్ని బావిలో పడేసి హతమార్చిన, కుందేలు పిల్ల నిజమైన జ్ఞానవంతురాలు " జ్ఞానవంతులు సమాజానికి దిక్సూచి లాంటి వారు, తాము ఉంటున్న సమాజానికి ఉన్నతంగా నిలుపాలని అనుకుంటారు, సమాజం లో భాగస్వముయులైన అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని, శ్రేయస్సు ను కాపాడే సామాజిక ఉద్దారకులు అవుతారు. సమాజ పరిణామ క్రమాన్ని నిషితంగా కుందేలు పిల్ల లాగా గమనించి నప్పుడే ఇలాంటి విషయాలు మనకి బోధ పడుతాయి, ఈ కోవ కి చెందిన అరుదైన జ్ఞాన వంతురాలు కల్వకుంట్ల కవిత, ఒక వ్యక్తి జీవితంలో ఉండే అనేక కొనాల్లో ఉద్యమం అనేది ఒక కోణామై ఉండొచ్చు, కానీ సబ్బండా వర్గాల సమస్య లే ఉద్యమం అయినప్పుడు, ఉద్యమమే జీవితం అయిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే తప్పకుండ ఆమె శ్రీమతి కవిత వంద సంవత్సరాలుగా జ్ఞానంకి దూరం చేయబడ్డ, ఉత్పత్తి కులాలు దేశ జనాభ లో సగానికి పైన ఉన్న బీ.సీలు, 80శాతం పైగా ఈ దేశానికి సంపదను సృష్టించే సృష్టి కర్తలు బిసిలు, ఏ రంగం లో కూడా బిసి లకు సరి అయినా సమాన వాటా లభించటం లేదు అన్న బి.సి లా స్తూల ప్రయోజనాలను సూక్ష్మంగా కవిత పరిశీలించి చూశారు. ప్రపంచికరణ నేపథ్యంలో వచ్చిన ఆధునికి కరణ, గ్రామాల్లో చేతి వృత్తులను చేరిపి వేసింది, కుల వృత్తులన్నీ కూలి పోయి, బ్రతుకు జీవుడా అంటూ పట్టణాలకు వలసలు పోయినాయి. నాగళి చెక్కి రైతుకు అందించే ఒడ్ల కమ్మర కులాలు, మట్టిని ప్రేమించి పూల కుండీలు, బొకేలు లేని కాలంలో, ఇంటికి పెంకులను, ఆహార పాత్రలను, కళ్ళు లోట్లను, బోనం పటువలను అమ్మడం ద్వారా మెరిసిన కుమ్మరులు, ఆకాశానికి అంటి ఉన్న తాటి చెట్లను శరీరానికి మోకు అనే బంధనం వేసుకొని ఏ కాలం లో అయినా బ్రతుకు పోరులో నిత్యం ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని పోరాడే గౌడన్నలు, నేనేమి సేతును, నేనేట్ల బ్రతుకుడు, ఊర్లోళ్ల కు కల్లు పోస్తే ఉద్దెర అడిగితిరి, పైసలు అడిగితే కట్టేసి కొడతాం అంటిరి, ఊరు కానీ ఊరు పోయి కల్లు నిను అమ్ముకుంటే కన్నెర్రా చేస్తిరి, బీర్, బ్రాండ్ లు వచ్చి ఎర్ర మందు లోకమంత ప్రాకి పోయి తెల్ల కల్లు తాగేటోడు లేక బ్రతుకు భారమయ్యే, కుల వృత్తినీ నమ్ముకుంటే కూడుకు గతి లేక పాయె, అని బ్రతుకు భారమవుతున్న గౌడన్నల జీవితాలను, ఇలా అన్ని బిసి కులాల బ్రతుకుల్లోకి త్రొంగి చూసింది, వారు అనుభవిస్తున్న బాధలను సూక్ష్మంగా గ్రహించింది, కవిత , ఇలా చెప్పుకుంటూ పోతే కమ్మరి, కుమ్మరి, ఒడ్రంగి, గౌడ, యాదవ, కురుమ, పెరిక, కాపు, చాకలి, మంగలి, గంగ పుత్ర, బెస్త, శాల, ఇతర సంచార జాతుల వందల కులాల చరిత్రలను, జీవన విధానాలను, వారికీ ఉండే ఉపాధి అవకాశాలను, రాజకీయ ప్రాతినిధ్యాలను, విద్య, ఉద్యోగ అవకాశాలను, అన్నింటిని తరువుగా చూసింది, నిశితంగా తెల్సుకున్నది, కవిత,



తధానతారం అనేక రాజకీయ కుట్రలు, కేసులతో ఒక మహిళను ఎంత గా ఇబ్బంది పెట్టకూడదో అంతగా ఇబ్బంది పెట్టిల్లు రాజ్యమేలే రాబంధులు అయినా వేరవకుండా నిను మొండి దాన్ని, నన్ను అన్యాయంగా జైలుకి పంపి జగ మొండిని చేసిళ్ళు అని నాడు ప్రకటించిన ఆ ప్రకటన రాజకీయ వర్గాల్లో వణుకు తెప్పించాయి, అదే వౌర వడిని, వాడిగా బిసి సమాజం వైపు కదిలించింది కవిత, అధికార దాహంతో ఉన్న ఉన్న కాంగ్రెస్ అనేక తప్పుడు హామీలను ఇచ్చింది, ముఖ్యం గా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ బిసి లకు 42 శాతం వాటా రిజర్వేషన్స్ కల్పిస్తాం అని కామారెడ్డి డిక్లరేషన్ చేసింది. బిసి లా ఓట్లు దండుకొని ఈ ఉసె లేకుండా కాలం ఎల్లదిస్తూ పోతున్న కాంగ్రెస్ కి కంట్లో నలుకలా మారింది కవిత . కాంగ్రెస్ ఇచ్చింనా హామీలను ప్రశ్నిస్తూనే బిసి ఉద్యమన్ని తన బుజాలపైకి ఎత్తుకున్నది కవిత, బతుకమ్మ ను ఎంత జాగ్రత్తగా పెర్చుతామో అంత జాగ్రత్తగా బి.సి కులాల్లో ఉన్నా అనేక కులాలను, తీరొక్క పువ్వుతో బతుకమ్మ పేర్చినట్లుగా 112 కులాలను, తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ (యూ.పీ.ఎఫ్) అనే గొడుగు క్రింద కు తీసుక వచ్చి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడుతున్నరు.. చరిత్ర తెలియని వాడు చరిత్ర సృష్టించలేరు అంటాడు బాబా సాహెబ్ అంబేద్కర్ , అయన మాటలనే స్ఫూర్తి గా వెనుక పడిన కులాల జీవన స్థితి గతులను కవిత పూర్తిగా అధ్యయనం చేశారు. ఈ మట్టి మనకు తినటానికి తిండి నీ ఇస్తున్నది బ్రతకటానికి దారి చూపుతున్నది, ఈ మట్టే ఇల్లయి, ఇటు ఇటుక అయ్యి మనకు ఇంత నీడను ఇస్తున్నది, తనువు చాలిస్తే తనలో మనల్ని దాచుకుటుంది.. ఈ మట్టి తో రుణ బంధం ఇంతేనా అని ప్రశ్నించుకున్నరు కవిత. కేవలం కూడు, గుడ్డ కల్పించినంత మాత్రాన ఈ సమస్య పరిష్కరించాపడదని నాడే సంకల్పించారు.. బిసి బిడ్డలైన ఈ ఉత్పత్తి మట్టి కులాలకు, తాను ఆధునిక సావిత్రి బాయి కావాలనుకున్నది.. పూర్తిగా బిసి సమస్యలు,రిజర్వేషన్ ఫలాలను, అందించటమే లక్ష్యంగా కంకణం కట్టుంది, అది ఎలాంటి కంకణం అంటే, ఈ రాష్ట్రం లోనే అనేక బిసి ఉద్యమాలను నడిపిన అనేక బిసి సంస్థ లకు, కూడా లేని అన్ని,కులాల వారి సపోర్ట్ తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ యూపీఎఫ్ కి అనుబంధం గా 112 కూలను పోగు చేసి, ఒకే గొడుగు క్రిందకు తీసుకొని వచ్చింది కవిత,కులాల వారీగా, 112 కులాలతో కులాల వారీగా సమావేశాలను నిర్వహించడం, యావత్ తెలంగాణ అన్ని జిల్లాల్లో పర్యటించి జిల్లా జిల్లాకొక రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్వహించడం, ప్రతి జిల్లాల్లో నిద్ర అవస్థలో ఉన్న బిసి ఉద్యమ ఆస్థిత్వాన్ని తట్టి లేపింది, లోతుగా వారి సమస్యలను విన్నారు, ఇందిర పార్క్ వేదికగా బిసి మహా ధర్నా, బిసి గర్జన లాంటి కార్యక్రమం లు తీసుకొని నిత్యం పదునైనా వాఖ్యలతో ప్రభుత్వం మెడపైన కత్తి ని రాణి రుద్రమదేవి లాగా తిప్పింది... యావత్ బి.సి సమాజం అంత కూడా పోరాడుతే కవిత లా నిత్యం లైవ్ లో అంశం ని ఉంచి పోరాడాలి అనే అంతగా, మీము ఎక్కడ వెనుకాపాడుతామో అని కొందరు పోటా పోటీగా ఈ బి.సి అంశాలను లేవనేత్తే లా వ్యూహాత్మక కార్యాచరణ రచించి పని చేసుకుంటూ పోయారు కవిత. నాడు ప్రభుత్వం కుల గణన చేయానికి ముందుకు వచ్చింది, తానే స్వయంగా కులగనన లో నమోదు చేసుకొని దానిలో ఉన్న పొరపాట్లను వేలెత్తి ప్రభుత్వం కి తెలియజేసింది, బి.సి డెడికేషన్ కమిషన్ వేయాలని అనేక మార్లు ప్రభుత్వంని డిమాండ్ చేశారు, వేసిన డెడికేషన్ కమిషన్ కి బి.సి సంఘా లతో వెళ్లి నివేదిక సమర్పించారు, దాని కాలపరిమితి తిరిపోతే డెడికేషన్ కమిషన్ కాలపరిమితిని పెంచాలని డిమాండ్ చేసింది, బీ.సి హక్కులకోసం, వారి రిజర్వేషన్ ల సాధాన కోసం ప్రభుత్వం ఒక్క బిల్లు తీసుకొస్తా అంటే ఒక్క బిల్లు కాదు, మూడు బిల్లు లు తీసుక రావాలని రాజకీయ పరమైన రిజర్వేషన్స్ ఒకటి అయితే భావి తరం బాగుండాలి అంటే విద్య లో, ఉద్యోగాలలో సైతం బిసి బిడ్డలకు అన్యాయం జరగొద్దు అని మండలిలో గర్జించింది, ఆ మూడు బిల్లులను సాధించింది.. ప్రభుత్వం చేసిన కుల గణన లో లోపాలను నిత్యం ప్రశ్నిస్తూ ఉన్న సంఖ్య ను,తగ్గించి చూపెట్టిన ప్రభుత్వం కి చురకలు అంటించి మల్లి కుల గణనకు డిమాండ్ చేసింది, పతాక శీర్షిక లో కవిత బి.సి ఉద్యమ ప్రయాణం నడుస్తుంటే దాన్ని ఇంకో దశకు మార్చటం కోసం రైల్ రొఖో కి పిలుపునిచ్చారు, ఈ పిలుపు తో బిసి సమాజం విస్మయానికి లోనాయ్యింది, కొన్ని ప్రధాన పార్టీలు ఏంటి ఈమె దైర్యం అని నోరేళ్ళ పెట్టినాయి అంటే అతిశోయోక్తి కాదు.. ఒక మహిళ గా ఇంతటి సాహసపేతమైన నిర్ణయం తీసుకున్నప్పుడే బీసి లకోసం పుట్టిన ఆధునిక సావిత్రి బాయి అని బి.సి సమాజం భావించింది... సొంత కుటుంబంలో అభిప్రాయా బేధాలు వచ్చిన పెద్దగా లెక్క చేయకుండా బిసి సమాజమే తన కుటుంభం గా కదిలిందంటే ఆమె ముమ్మాటికీ బిసి ల ఆత్మ బంధువు కాకా ఇంకేం అవుతారు.. బిసి ఉద్యమలు బిసిలే చేయాలె, ఎస్సీ , ఎస్టీ ఉద్యమలు వాళ్లే చేసుకోవాలె అనే సంకుచిత స్వభావం దృక్పధం కలిగి, కవిత, అగ్ర వర్ణ బిడ్డ గా చెబుతున్న కొంత మంది తెలుసుకోవాల్సిన అంశం భవిష్యత్ రాజకీయలను, తెలంగాణ రాష్ట్రం లో ప్రభావితం చేయగలిగిన నేర్పరి, విషయాపరిజ్ఞాని, పరిశోదకులు, అంకుటిత దీక్ష దక్షురాలు, దారాలంగా అన్ని భాషల్లో కెసిఆర్ లా అనర్గాలంగ మాట్లాడి ఒప్పించే దిట్ట, దైర్యశిలి మాస్ లీడర్ కల్వకుంట్ల కవిత, అన్న విషయం గుర్తేరగాలి, కవిత బతుకమ్మ ను ఎంత పవిత్రంగా ఎత్తుకుంటారో అంతే పవిత్రంగా బిసి ఉద్యమాన్ని ఎత్తుకున్నారు, ఇవ్వాళ బతుకమ్మ ను విశ్వ పీఠనా నిలబెట్టింది, రేపు బి.సి హక్కుల ను అంతే స్థాయిలో నిలబెడుతుంది, తెలంగాణ చారిత్రక ఘట్టలలో కవిత, చేపట్టిన బి.సి ఉద్యమం నిలిచిపోతుంది, ఇలాంటి కవిత అమ్మ మా బిసి లా ఆత్మ బంధువు కాకా ఇంకేం అవుతారు..మీ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్.

# స్నేహా బంధం నమ్మక ద్రోహం

నిజమైన స్నేహానికి ఏ మాత్రం విలువ లేదని విశ్లేషించారు.అదృష్టంతో దొరికిన ప్రేమ పేదవాడితో చేసిన స్నేహం ఇవి రెండు ఎప్పటికీ మోసం చేయవన్నారు.ప్రాణ స్నేహితుల బంధం ప్రాణం పోయేవరకు ఉండాలిగానీ మధ్యలోనే వీగిపోతున్నాయన్నారు.మంచి స్నేహితులు దొరకడం అనేది నేటి దినాల్లో ఉత్త మాటేనన్నారు.నేటి స్నేహాలు తాగుడుకు తినడుకు తిరుగుడుకు దందాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తున్నాయన్నారు.నేటి సమాజంలో ఘాటు మోసాలకు హద్దులు లేకుండా పోతున్నాయన్నారు.మనుషుల జీవితాలతో వ్యాపారాలు ఆడుతున్న నేటి స్నేహపు విలువలు ఎంతటి క్షీణతను ప్రదర్శిస్తున్నాయో ఎవరు పసిగట్టలేకపోతున్నారన్నారు.రాజకీయ ప్రస్థానం మొదలుకుంటే,అధికార ప్రస్థానం వ్యాపార ప్రస్థానం,ఉద్యోగ ప్రస్థానం,అన్నిట్లల్లో స్నేహం విలువలు అట్టడుగు స్థాయికి చేరిపోతున్నాయన్నారు.స్వార్థపు స్నేహితులతో జర జాగ్రత్త అంటూ హితవు పలికారు.ప్రాణాలకు ప్రాణాలు ఇచ్చే స్నేహితులు ఎక్కడో ఒక కాడ లేకపోలేదన్నారు. ఏ కుటుంబంలోనైనా భార్యల స్వభావం భర్తలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు,స్నేహితుల స్వభావం అవతలి స్నేహితులు కష్టకాలంలో ఉన్నప్పుడు,రాజకీయ నాయకుల స్వభావం ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత వాళ్ల వాళ్ల నిజస్వరూపాలు బయటపడగలవన్నారు. అవసరాలను అధిగమిస్తున్న స్నేహమే అనుభూతిని ఇస్తుందన్నారు.ప్రేమానురాగాల మధ్య చిరునవ్వుతో స్నేహం చేసే వ్యక్తుల మధ్య విపరీతమైన గొడవలు ఉంటాయన్నారు.ప్రస్తుత కాలంలో అవసరాలను బట్టి స్నేహాలు కొనసాగుతున్నాయన్నారు.ఎన్ని గొడవలు పడ్డ ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు మనుషుల జీవితాలను అంధకారంలోనికి నెట్టివేస్తున్న నేను ఉన్నాను అనే స్నేహబంధమే ప్రపంచంలో అన్నిటికన్నా గొప్పదన్నారు.కష్టకాలంలో ఉన్న వ్యక్తిని ఆదుకోలేని స్నేహం ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అన్నారు.ఏది ఏమైనా స్నేహానికి విలువ లేని నేటి దినాల్లో అనరగారిపోతున్న మానవ విలువలకు దీటైన స్నేహ బంధాలను కొనసాగిస్తున్న ఆదర్శ స్నేహితులను కనుగొనగలమా అంటూ సమాజం ఎదురుచూస్తుందన్నారు.డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకుండా సంపాదనకు ప్రాధాన్యతలను ఇవ్వకుండా కష్ట కాలంలో ఒకరికొకరు అండగా ఉండి ఆదుకోబడిన స్నేహాలే కడవరకు నిలుస్తాయన్నారు.100 సహాయాలు చేయబడ్డ పరస్పర స్నేహితుల మధ్య ఒక్క చిన్న పనిజాప్యం పతాక స్థాయి గొడవలను ప్రేరేపిస్తున్నాయన్నారు.ప్రపంచంలో వెలపెట్టి కొనలేనిది స్నేహబంధం ఒకటే అన్నారు.స్నేహానికి విలువనిస్తున్నారా, విడగొడుతున్నారా ఎటు పోల్చుకోలేక పోతున్నామన్నారు.సమాజంలో ఎంతటి విలువైన వ్యక్తులైన మోసపోయేది,నమ్మకద్రోహానికి గురయ్యేది, ఎక్కువగా నమ్ముతున్న స్నేహితులతోనే అన్నారు.నేటి స్నేహాలన్నీ పైన ఆప్యాయంగా నటిస్తూ లోలోపల పగలు ప్రతీకారాలు కుట్రలతో నిండిపోతున్నాయన్నారు.ఆదర్శప్రాయుల స్నేహ బంధాలు ఆదర్శప్రాయంగానే నిలుస్తున్న తరుణంలో మనుషుల విలువలను బట్టి స్నేహాలు చేయడం పక్కనపెట్టి మనుషుల సంపదలను బట్టి మనుషుల స్థాయిలను బట్టి మనుషుల అధికారాలను బట్టి మనుషుల పలుకుబడులను బట్టి మనుషుల ఆర్థిక లావాదేవీల స్తోమతలను బట్టి స్నేహాలు కొనసాగిస్తున్న పరిస్థితులు ఏర్పడుతున్నందుకు ఎంతో బాధపడాల్సి వస్తుందన్నారు. స్నేహంలో నమ్మకం లేని వ్యక్తులే నమ్మించి మోసం చేస్తున్నారన్నారు.నేటి దినాల్లో నాశనాన్ని కూడా స్నేహంలో భాగంగానే గుర్తించే స్థితులకు దిగజారిపోతున్నామన్నారు.మనుషులను నమ్మించి నట్టేట ముంచేది మాత్రం ముమ్మాటికి నమ్మకద్రోహులైన స్నేహితులేన్నారు.పబ్ కల్చర్కు క్లబ్ కల్చర్కు,రిసార్టుల కల్చర్కు అలవాటు పడుతున్న స్నేహితులు ఆడ మగ తేడా లేకుండా విచ్చలవిడి జీవితాలకు మరిగిపోతూ నిజమైన స్నేహపు విలువలను నింగిలో కల్పేస్తున్నారన్నారు.స్నేహం విలువలతో చీలిపోతున్న బ్రతుకుల మధ్య చిచ్చురాజేస్తున్నది మాత్రం నమ్మకద్రోహమేనన్నారు. నాయకులను నాయకులే మోసం చేయడం అధికారులను అధికారులే మోసం చేయడం స్నేహితులను స్నేహితులే మోసం చేయడం ప్రేమికులను ప్రేమికులే మోసం చేయడం భార్యలను భర్తలు మోసం చేయడం భర్తలను భార్యలు మోసం చేయడం,బంధువులను బంధువులే మోసం చేయడం,వ్యవస్థలను వ్యవస్థలో పనిచేస్తున్న వాళ్లు మోసం చేయడం ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల మోసాలకు నమ్మకం లేని స్నేహపు విలువలే ప్రధాన కారణంగా మారిపోతున్నాయన్నారు.కష్టపు విలువలు కన్నీటి బాధలు నిజాయితీగా స్నేహం చేస్తున్న వ్యక్తులకు మాత్రమే సొంతంగా మారిపోతున్నాయన్నారు.అలాంటివాళ్లు నిజమైన స్నేహానికి విలువనిస్తూ సమాజానికి ఆదర్శవంతంగా నిలుస్తూ పడరాని బాధలను పడుతూ ఎనలేని శ్రమలను అనుభవిస్తూ ఒంటరి జీవితాన్ని అలవాటు పడి చావలేక బ్రతకలేక జీవితాలను నడిపిస్తున్నారన్నారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు ఎదురిస్తే దాడులు సమాజ నాశనానికి నాంది పలుకుతున్న పాలక, ప్రభుత్వ వ్యవస్థల మధ్య నేటి సమాజం ఎటు పోతుందో అర్థం కాక ఏమైపోతుందో పొంతన లేక,మనుషుల మానవత్వాన్ని స్నేహపు విలువలను తలచుకుంటేనే భయం వేస్తుందన్నారు.ప్రతి ఒక్కరు పైస సంపాదన మిన్నే కన్నేస్తుంటే పేదలను కాపాడే దేవడంటూ సమాజం అడుగుతుందన్నారు.మానవత్వపు విలువలను బంధించి అవసరంలో సహాయ పడ్డ చేతులను తన్ని తరిమికొట్టే నాయకులు, పాలకుల మధ్య, స్వార్థపూరిత స్నేహితుల మధ్య,పవిత్రమైన స్నేహపు విలువలు పతనమైపోతున్నాయన్నారు. మనసు నిండా కుళ్ళు పెట్టుకొని పైకి నటించే స్నేహాలు భయంకరమైన ప్రమాదకరమైనవని అలాంటి స్నేహపు విలువలకు నీతి నిజాయితీ నియమాలు బంధుత్వాలు ఆప్యాయతలు ప్రేమానురాగాలు కష్టకాలంలో సహాయపడటం లాంటివి ఉండకపోగా నిజమైన స్నేహితులను అర్థం చేసుకోవడం లాంటివి ఏమాత్రం ఉండవన్నారు.సమాజం బాగుండాలి అందులో నేనుండాలి అని కోరుకునే నాటి దినాల్లో స్నేహ విలువలు ఎంతో గొప్పగా ఉండేవ న్నారు.సమాజం ఏమైపోయినా పర్వాలేదు నేను మాత్రం బాగుండాలి అనే స్వార్థం మధ్య నీటి స్నేహ బంధాలు కొనసాగుతున్నాయన్నారు.పవిత్రమైన స్నేహానికి ప్రాణ త్యాగం లాంటి విలువనిచ్చే వ్యక్తులు దొరకడం స్నేహానికే గర్వకారణం అన్నారు.దిగజారిపోతున్న మనుషుల విలువలను అదిమిపట్టి కాపాడేది నిజమైన స్నేహమే నన్నారు.నమ్మిన వ్యక్తుల కోసం నాశనమైపోయిన పర్వాలేదు అనుకునే స్నేహితులు నేటి దినాల్లో దొరకడం చాలా అరుదు అన్నారు.ఒకవేళ అలాంటి స్నేహితులు దొరుకుతే కాపాడుకోవడం అవతలి స్నేహితుల స్వభావం మీద వ్యక్తిత్వం మీద వాళ్లు కనపరిచే స్నేహం మీద ఆధారపడి ఉంటుందన్నారు. ఎంత కష్టాన్ని ఎదుర్కొనైనా స్నేహపు విలువలను కాపాడుకొండంటు సూచించారు.

